తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 250 పేజీలు - 6 గురువారం 01 ఆగస్టు 2024

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు ప్రాధ్యాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

- ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 31: తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.

సబితా VS రేవంత్



- సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు
- నేనెవరి పేర్లు అసెంబ్లీలో ప్రస్తావించలే
- గతంకన్నా మిన్నగా ..ప్రజాస్వామ్యంగా సమావేశాలు
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 31: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై ఎందుకు కక్ష కట్టారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆశాకిరణం అవుతావని తానే చెప్పానని, సిఎం అవుతావని కూడా చెప్పానని, మనస్ఫూర్తిగా రేవంత్‌రెడ్డిని ఆశీర్వదించానన్నారు. సబితక్క తనని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన మాట వాస్తవమేనని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు కాబట్టే అప్పుడు జరిగిన పరిణామాలను సభలో చెప్పాల్సి వచ్చిందన్నారు. వివరాలు 2లో

వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

- కొనసాగుతున్న సమాయక చర్యలు
- ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు

రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా

- పదేళ్ల పనుల్లో కెసిఆర్ ఉన్నారు
- ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు
- అసెంబ్లీలో కెటిఆర్ విమర్శలు

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 31: గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో వివరాలు 2లో

తెలంగాణలో రైతు రుణ మాఫీ

- హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్



ప్రధాని మోడీతో డికె శివకుమార్ భేటీ

బెంగళూరు అభివృద్ధికి సహకరించాలని వినతి

కవిత తదితరుల కస్టడీ 13 వరకు పొడిగింపు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 31: ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఇదే కుంభకో ణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

ఆర్టీసి బస్సుల్లో మహిళల ప్రయాణంకు సంబంధించి కావాలని కొందరు దుష్ప్రచారం!శాసన సభలో మంత్రి పొన్నం

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31: ఆర్టీసి బస్సుల్లో మహిళల ప్రయాణంకు సంబంధించి కావాలని కొందరు కొన్ని వీడియోలు తీసి వారి పార్టీ సోషల్ మీడియా ద్వారా వస్తున్నాయని, వాటిని విచారించాలని రవాణ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం శాసనసభ సమావేశాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ నుండి జమ్మికుంట వెళ్తున్న బస్సులో ఊరికే వెళ్లిపాయాలు తీసుకుంటు వెళ్తున్నారని వీడియోలు వచ్చాయన్నారు. రవాణా శాఖ మంత్రిగా డిసెంబర్ 9 నుండి మహిళకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యంపై స్కీమ్ సక్సెస్ అయిందని మొదటి నుండి కల్ల మంట జరుగుతుందన్నారు. ఆటో కార్మికుల పేరు మీద మాట తెస్తున్నారు..మీకు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం

చేయడం ఇష్టమా లేదా..? వాళ్ళని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారు..అని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై మండిపడ్డారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి తెలిపారు. మహిళను అవమాన పరిచే విధంగా ఏం పని లేక తిరుగుతున్నారనీ అవహేళనగా వస్తున్న వీడియోల మీద చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులను ఆదేశించారు.మెట్రో వచ్చిన తరువాత 5 లక్షల మంది ప్రయాణికులు వెళ్తున్నారన్నారు. అప్పుడు ఆటోల మీద ప్రభావం పడలేదా..? ఓల, ఉబర్ వాళ్ళు మొదలైన తరువాత ప్రభావం పడ లేదా..? ఒక పరిణామం జరిగినప్పుడు ఇంకో పరిణామం మీద ప్రభావం పడుతుందని.. ఆ ప్రభావం పడకుండా సూచనలు చేయాలని.. అవహేళన మీద వీడియోలు ఎవరు సృష్టిస్తే వారి మీద చర్యలు తీసుకోవాలన్నారు.. షూటింగ్ లు చేసి పెట్టే వీడి యోలాపై చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు.

సిఎం రేవంత్‌తో మంత్రాలయ పీఠాధిపతి భేటీ

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామిజీ బుధవారం ముఖ్యమంత్రి ని ఆయన నివాసంలో కలిసారు. ఆగష్టు 20,21,22న మంత్రాలయంలో జరిగే రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలకు ముఖ్యమంత్రిని పీఠాధిపతి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. స్వామితో పాటు ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, చిట్టెం పర్ణికా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డిలు సిఎంను కలిశారు. ఈ సందర్భంగా సిఎం పీఠాధిపతిని సన్మానించారు.

ప్రధాని మోడీతో డికె శివకుమార్ భేటీ

- బెంగళూరు అభివృద్ధికి సహకరించాలని వినతి

తొలి అక్షరం/బెంగళూరు,జూలై31: కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. బెంగళూరు అభివృద్ధి, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మరిన్ని నిధులు ఇవ్వాలని కోరారు. గుజరాత్ గిఫ్ట్ సిటీ తరహాలో బెంగళూరును అభివృద్ధి చేయాలని కర్ణాటక ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని చెప్పారు. ఆ అభ్యర్థనను సానుకూలంగా పరిగణించకపోవడంతో టన్నెల్ ప్రాజెక్ట్, సిగ్నల్ రహిత కారిడార్, ప్రధాన రహదారులు, బెంగుళూరులో తుఫాను నీటి కాలువల అభివృద్ధి, నీటిపారుదల ప్రాజెక్టుల కోసం మరిన్ని నిధులు కోరామని అన్నారు. కాగా, జాతీయ ఖజానాకు అత్యధిక పన్నులు అందజేసే రెండో మహానగరం బెంగళూరు అని డీకే శివకుమార్ తెలిపారు. అయితే కేంద్ర బ్జడెట్‌లో ఏమీ కేటాయించలేదని విమర్శించారు. అందుకే మౌలిక సదుపాయాలకు నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఎగువ తుంగభద్ర ప్రాజెక్టుపై గత బ్జడెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించినప్పటికీ కేంద్రం ఎలాంటి నిధులను విడుదల చేయకపోవడాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. మరోవైపు తమిళనాడుకు నిర్దేశిత నీటి కంటే అదనపు నీటిని జూలైలో విడుదల చేయడంపై ప్రధాని మోదీకి వివరించినట్లు డీకే శివకుమార్ తెలిపారు. మహాదాయి సమస్యపై జోక్యం చేసుకోవాలని ప్రధానిని కోరినట్లు చెప్పారు. అయితే రెండు రాష్ట్రాలు ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించినట్లు వెల్లడించారు.

నేడు వయనాడ్‌లో రాహుల్, ప్రియాంకల పర్యటన

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 31: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురువారం కేరళలోని వయనాడ్‌ను సందర్శించి కొండ చరియలు విరిగిపడిన దుర్ఘటన బాధితులను పరామర్శిస్తారని వర్గాలు తెలిపాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం రాహుల్, ప్రియాంక బుధవారం వయనాడ్‌ను సందర్శించవలసి ఉండగా భారీ వర్షం, ప్రతికూల వాతావరణం కారణంగా వారు అక్కడకు చేరుకోలేరని అధికారులు తెలియచేశారు. దీంతో వారిద్దరూ తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. మేప్పడిలోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాల, సెయింట్ జోసెఫ్ అప్పర్ ప్రైమరీ స్కూలులో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను రాహుల్, ప్రియాంక గురువారం సందర్శిస్తారని వర్గాలు తెలిపాయి. మేప్పడిలోని డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజీని కూడా వారిద్దరూ సందర్శిస్తారని వారు చెప్పారు.

సబితా వర్సెస్ రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరిందని, మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని సబితా హామీ ఇచ్చారని, కాంగ్రెస్ తనని అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే బిఆర్ఎస్‌లో సబితా చేరారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తాను చెప్పింది నిజమో కాదో సబితక్క గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని నిలదీశారు. అధికార కోసం కాంగ్రెస్‌ను వదిలి బిఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి తీసుకున్నారని ధ్వజమెత్తారు. తమ్ముడిగా తనని సబితక్క మోసం చేశారని కాబట్టే కెటిఆర్‌ను నమ్మవద్దని చెప్పానన్నారు.తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మధ్య ఒక మినీ యుద్ధమే నడిచింది. ఈ క్రమంలో.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయం సబిత అని భట్టి చెప్పారని సీఎం తెలిపారు. సబితక్క కోసం ప్రచారానికి పోతే తన మీద కేసులయ్యాయని సీఎం గుర్తుచేసుకున్నారు. అక్కల మాటలు నమ్మి నేను మోసపోయానని కేటీఆర్‌కు చెప్పానని, వాళ్ళ పేర్లు చెప్పలేదుగా అని అన్నారు. తనను కాంగ్రెస్‌లోకి రమ్మని చెప్పిన సబిత అక్క తనకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ మారిందని, తాను మాట్లాడిన దాంట్లో అన్ పార్లమెంట్ భాష లేదని, తాము అసెంబ్లీని డెమోక్రటిక్‌గా నడుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంకా చాలా విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. ఆ విషయాలు ఆయన సభలో చాలా టైం ఇచ్చినా... అవకాశం ఇవ్వలేదు అంటున్నారు.. సబితక్కకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాము.. అక్క వ్యక్తిగతంగా మాట్లాడినందుకే, నేను మిగతాది పూర్తి చేసిన.. కేసీఆర్, హరీష్ ఎందుకు దుమ్మాకొట్టారు... సబితక్క ఇంత ఆవేదన చెందితే కేసీఆర్, హరీష్ రావులు సభలోకి రావాలిగా, మాట్లాడాలి గా.... కేటీఆర్, హరీష్ రావులు మేమే చాలు అన్నప్పుడు, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్‌ను తీసేయ్యండి.. అసెంబ్లీలో ఇంత చర్చ ఉమ్మడి రాష్ట్రంలో కూడా జరగలేదు... నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉన్నాను.. కానీ ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ డెమొక్రసీగా నడుస్తోంది.కేంద్ర ప్రభుత్వ బడ్జెకు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది.. సభలో సస్పెన్షన్ ఉండొద్దన్నదే మా ఆలోచన.. అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం కూడా రద్దు కావొచ్చు.. గతంలో కోమటి రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలు రద్దు చేశారు. దేనికైనా సమయం సందర్భాన్ని బట్టి ఉంటుంది.. మేము ఇంకా మార్షల్స్‌ను కూడా వాడటం లేదు.. ఈ మధ్యలో నాతో కలిసి 10 నుంచి 12 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీ తాగారు.. కలవడం, టీ తాగడం అనేది రాజకీయాలకు సంబంధం లేదు.. పొత్తులో ఎంతో మంది సీట్లు కోల్పోయారు.. అందులో భాగంగానే సబితక్క కొడుకుకు టికెట్ రాకపోవచ్చు..అని అన్నారు.

తెలంగాణలో రైతు రుణ మాఫీ

- హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 31: తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణ మాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశ వ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్ధత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎబెఆఎం కూటమి భారత దేశ రైతులకు ఓ÷ూఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ పక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించే ప్రయత్నం చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదు.. అభిశంసించాలి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని కేటీఆర్ నిలదీశారు. చక్కటి బ్జడెట్ ప్రవేశపెట్టాం.. మమ్మల్ని అభినందిస్తారేమో అని అనుకున్నట్టు భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. ఎందుకు అభినందించాలి..? ఏం చూసి అభినందించాలి..? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పినందుకు అభినందించాలా..? డిక్లరేషన్లకు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకు అభినందించాలా.? 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా..? అభినందించడం కాదు మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్స్ సిస్టం లేదు కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు నాలుగేండ్లు భరించాలి తప్ప మరో మార్గం లేదు. ఎన్నో హామీలు, వాగ్దానాలు ఇచ్చి మరిచారు. అరచేతిలో వైకుంఠం చూపించి, నానా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. వాటిని చేయలేక ఇప్పుడు ఇబ్బంది.పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని స్లోగన్‌తో యాడ్స్ చేశారు. ఈ మార్పు మార్పు అనే దానికి పల్ల దుర్గయ్య అనే కవి మంచి పద్యం చెప్పారు. ఈ కాంగ్రెస్‌కి ఆ పద్యం సరిగ్గా సరిపోతుందని తెలుపుతూ కేటీఆర్ ఆ పద్యాన్ని సభలో చదివి వినిపించారు.

వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

- కొనసాగుతున్న సమాయక చర్యలు
- ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు

తొలి అక్షరం/తిరువనంతపురం,జులై 31: వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపోతున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపించింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటిలో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవచ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకుపోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడింది. మొత్తం మూడుసార్లు కొండచరియలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొందరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబాపైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయాలని సుదర్శన్ అంటున్నాడు.

మృతుని కుటుంబానికి సేను రాజేష్ అర్థిక సహాయం

తొలి అక్షరం/దంతాలపల్లి,జూలై31: దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన జటంగి యాకయ్య (37) ఇటీవల రో డ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బుధవారం యాకయ్య దశదిన కర్మ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యా వృత సేను రాజేష్ మృతుని కుటుంబానికి రు.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.ఆయన వెంట మార్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరీంనగర్ సభలో డ్యాగల శ్రీనివాస్‌కి ఘనంగా సత్కారం

- జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌చే ప్రత్యేక అభినందనలు

తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట)జూలై31: తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ సమగ్ర కుల గణన సాధన యాత్ర గత నెల 14 నుండి 31 వరకు కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు చేపట్టిన 17 రోజుల యాత్ర పూర్తి చేసుకుని కరీంనగర్ లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్ లో 31న పెద్ద ఎత్తున జరిగిన ముగింపు సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులతో పాటు నర్సంపేట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

రెడ్లవాడలో వైద్య శిబిరం

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై31: రెడ్లవాడ గ్రామంలోని కోళ్ల ఫామ్‌లో పనిచేస్తున్న కూలీలకు వైద్య శిబిరం నిర్వించి ప్రజలకు సీజనల్ వ్యాధులు పట్ల ఆహగ్రాన వ్యక్తిగత పరిశు భ్రత మరియు సీజనల్ వ్యాధిలో రాకుండా ముందు జాగ్రత్తగా చెప్పి అవగాహన కలిగించిన డాక్టర్ ఎం.డి రహీల డాక్టర్ తన్వీర్ డాక్టర్ సుమన్ డాక్టర్ మౌనిక మరియు ఆశ వర్కర్ శ్యామలత కవిత, కోళ్ల ఫారం నిర్వాహకులు సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది,మండల పంచాయతీ సిబ్బంది, అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం కృతజ్ఞత సభను విజయవంతం చేయండి: కాండ సంజీవ్

తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై31: ఎంఆర్ సిలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి కొండా సంజీవ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల కాలం నుండి పదోన్నతుల కొరకై ఎంతో ఆశతో ఎదురుచూసిన ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ శుభ సందర్భంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నెల 2వ తేదిన ఎల్బి స్టేడియం హైదరాబాద్లో జరగబోయే "కృతజ్ఞత సభ " కు ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయ మిత్రులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని అత్యాధిక సంఖ్య లో సకాలంలో హాజరు కాగలరని తెలియజేషారు. ఈ కార్యక్రమంలో కే.శ్రీనివాసరెడ్డి, పి.సీనయ్య, జి.ఉపేందర్,జయపాల్,సిఅర్పి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

షిఫ్ట్ కారులో వచ్చి షిఫ్ట్ చేశారు... పందెం కోళ్ల దొంగల అరెస్ట్...

- పెద్దపల్లి ఏసీపీ కృష్ణ

తొలి అక్షరం/పెద్దపల్లి,జూలై31: కోళ్లను దొంగలించే ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. జిల్లాలోని కాట్నపల్లిలో ఇటీవల చోరీకి గురైన పందెం కోళ్లను ఎత్తుకెళ్లిన ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ జి కృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలను వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కోళ్లను దొంగలిస్తున్న ఈ ముఠా నాటు కోళ్లు, పందెం కోళ్లను చోరీ చేస్తున్నారు. మార్కెట్లో మంచి ధర పలికే కోళ్ల ఆచూకి కోసం పగలు రెక్కి చేసి రాత్రి పూట వాటిని ఎత్తుకెళ్తారు. ఈ నెల 26న జిల్లాలోని సుల్తనాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాట్నపల్లిలో చీటి సతీష్ కు చెందిన 20 కోళ్లను ఎత్తుకెళ్లారు. నిందితులను ఏపి7 ఏవి 7659 అనే నెంబరు గల కారుతో పాటు 22 కోళ్లను రికవరీ చేశారు. ఏపీలోని కంచికచర్ల మండలం పరిటాలకు చెందిన మేచర్ల యేసు బాబు (38)పై ఏపీలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కోళ్లను ఎత్తుకెళ్లిన ఐదు కేసులు ఉన్నాయన్నారు. గ్యార విష్ణు(26)పై రెండు కేసులు, మేచర్ల కిషోర్(38)పై ఏడు కేసులు ఉన్నాయి. కాట్నపల్లి నుండి కోళ్ల దొంగతనం చేసిన కేసులో ఈ ముగ్గురిని అరెస్ట్ చేశారు. వీరంతా కూడా జల్సాలకు అలవాటు పడి కోళ్లను

దొంగలించడమే వృత్తిగా పెట్టుకున్నారని పోలీసుల విచారణలో తేలింది. **కోళ్ల కోసం షిఫ్ట్ కారు...** నిందితులు కోళ్లను దొంగలించేందుకు ప్రత్యేకంగా ఓ కారులోనే సంచరిస్తున్నారు. పగలంతా రెక్కి నిర్వహించి అర్థరాత్రి వేళల్లో మార్కెట్ లో ధర పలికే కోళ్లను ఎంచుకుని వాటిని ఎత్తుకెల్తుంటారు. ఏపీలో సంక్రాంతి సమయంలో జరిగే పందెం కోళ్లను పోషకాలతో యజమానులు పెంచి పోషిస్తుంటారు. ఈ కోళ్లను దొంగలించినట్టయితే ధర కూడా బాగా పలుకుతుందని భావించిన ఈ ముఠా ఎక్కువ ధర పలికే కోళ్ల ఆచూకి దొరకబట్టేందుకు పగటిపూట అన్వేషణ చేస్తారు. అర్ధరాత్రి సమయంలో వాటిని అదే కారులో ఎత్తుకెళ్తుంటారు.

బలరాముడే... పార్టీ రథసారథి?

- త్వరలో ఉత్కంఠకు తెర

తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై31: పీసీసీ రాష్ట్రపదవికోసం గత నాల్గు నెలల నుండి పీసీసీ పోస్ట్ కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన కీలక నేతలు జోరుగా లాబీయింగ్ చేశారు.కొద్దిరోజులు ఢిల్లీలోనే మకాం వేశారు.చివరికి హైకమాండ్ ఎస్టీ నేత వైపు మొగ్గుచూపారని అభ్యర్థి ఎవరనే అంశం కొద్ది రోజులోనే తేలనున్నట్లు విశ్వసనీనమాచారం.

అంతా సరే.. కానీ:

పీసీసీ చీఫ్ ఎంపిక కోసం ఇటీవల పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు.హైకమాండ్ పెద్దలతో మాట్లాడారు.మంత్రులు, కీలక నేతల సూచనలను కూడా అధిష్ఠానం పరిగణలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎస్టీ (లంబాడ) సామాజిక వర్గానికి చెందిన నేతకు పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉంది. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.అతని అభ్యర్థిత్వంపై సీఎం రేవంత్ సహా మంత్రులు,కీలక నేతలు సానుకూలంగా ఉన్నారని సమాచారం.అందరి అభిప్రాయం తీసుకునే బలరాం నాయక్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారని, ప్రకటించడమే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగాచర్చ జరుగుతుంది.

ఆలస్యం ఎందుకంటే?

పీసీసీ చీఫ్ అభ్యర్థిత్వం కన్ఫామ్ అయ్యింది.సీఎం రేవంత్ రెడ్డి వచ్చేనెల 2వ తేదీ నుంచి విదేశాలకు వెళుతున్నారు.ఫారిన్ టూర్ ముగించుకొని 14వ తేదీన స్వదేశం తిరిగొస్తారు.ఆయన రాష్ట్రానికి వచ్చిన తర్వాత పీసీసీ చీఫ్‌ను ప్రకటిస్తారు.సీఎం రేవంత్ రాష్ట్రంలో ఉండకపోవడంతో పీసీసీ చీఫ్ అభ్యర్థి ప్రకటన వాయిదా పడింది.వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిపై స్పష్టత వచ్చిందని కాంగ్రెస్ నేతల్లో చర్చ జరుగుతోంది.బీసీ సామాజిక వర్గానికి

చెందిన నేతకు కార్యనిర్వహక అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉంది. ఎది ఏమైనా అనుభవజ్ఞుడైన ఓ మంచి నేతకు రాష్ట్ర పీసీసీ చీఫ్ పదవిని అప్పగించడం వల్ల కాంగ్రెస్ కార్యకర్తల్లో మంచి జోష్ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ స్తంభాలపై పొంచి ఉన్న ప్రమాదం

- జాతీయ రహదారి పక్కనే..పొంచి ఉన్న ప్రమాదం

- బుడ్లు పలిగిన నేటికి పట్టించుకోని విద్యుత్ అధికారులు

తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై31: పలుచోట్ల విద్యుత్ స్తంభాలపై బుడ్లు పలిగి.. తీగలు దర్శనమిస్తున్న ఘటన మండలంలోని పెద్దనాగరం స్టేజ్ పరిధిలోని జాతీయ రహదారి పై దర్శనమిస్తున్నాయి. స్తంభాల పైనే విద్యుత్ తీగలు నేలకు ఎప్పుడు పడతాయోనని భయం గుపిట్లో ప్రజలు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రమాదకరంగా పడి ఉన్న స్తంభాలపై బుడ్లు పలిగిన నేటికి విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని పెద్దనాగరం స్టేజ్ పరిధిలోని వరంగల్- ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న సుమారు 6 విద్యుత్ స్తంభాలపై బుడ్లు పలిగి స్తంభాల పైనే దర్శనమిస్తున్నాయి. ఒకవేళ స్తంభం పై విద్యుత్ తీగలు కింద పడితే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. మెయిన్‌రోడ్డు కావడంతో ప్రతి నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వెంటనే సరిచేయకపోతే ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు. ఏ ప్రమాదం జరుగుతుందోనని రోడ్డు పక్కన వెళ్లే ప్రయాణికులు, గ్రామస్థులు భయపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి పెద్ద ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ స్తంభాల పై తీగలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి

- అరెస్ట్ చేసిన ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులను విడుదల చేయాలి: చొప్పరి శేఖర్

తొలి అక్షరం/కేసముద్రం,జూలై31: సివిల్ సప్లై కార్మికుల సమస్యలపై హైదరాబాద్ లో ఏఐటీయూసీ ఆద్వర్యంలో జరిగే ధర్నాకు వెళ్తుతున్న ఏఐటీయూసీ హమాలీ నాయకులను ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గుచేటని ఈ అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ ఆరెస్ట్ చేసిన ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు.బుధవారం చొప్పరి శేఖర్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ..శ్రమను నమ్ముకొని నిరంతరం సివిల్ సప్లై రంగంలో పనిచేస్తున్న ప్పటికి కార్మికుల జీవితంలో వెలుగులేదని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న హమాలీల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఈ రోజు సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లో జరిగే ధర్నాకు వెళ్తున్న హమాలీ యూనియన్ నాయకులు వడ్డబోయిన లక్ష్మీ నరసయ్య, రాజభైన శ్రీను, బానోతు రాజు, బిచ్చు, శీను, గణేష, బిక్షపతి, బద్రు, అజ్మీర నరేష్ తదితరులను ముందస్తు అరెస్ట్ చేయడం కార్మికుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిని అవలంభిస్తోందని దుయ్యబట్టారు. వెంటనే పాలక ప్రభుత్వాలు అరెస్ట్ చేసిన హమాలీ యూనియన్ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కార్మిక లోకం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన

తొలి అక్షరం/కేసముద్రం,జూలై31: జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పర్యవేక్షణలో కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కేసముద్రం ఎస్సై మురళీధర్, సిబ్బందితో కలిసి నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గుడంబ, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క అవశ్యకత గురించి అవగా హన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై మురళీధర్ రాజు మాట్లాడుతూ...ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు.సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని ప్రభుత్వం పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని,లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని,గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

గీతాంజలి డి.జి ప్రైమరీ పాఠశాలలో ఫ్రెంచ్ డే వేడుకల నిర్వహణ

తొలి అక్షరం/చేన్నారావుపేట(నర్సంపేట),జూలై31: ఫ్రాన్స్ జాతీయ దినోత్సవానికి ఇంగ్లీష్ మాట్లాడే దేశాలలో ఇవ్వబ డిన సాధారణ పేరు ఫ్రెంచ్ నేషనల్ ఫ్రాం కైస్ అని దీనినే ఫ్రెంచ్ నేషనల్ డే అని అంటారు అయితే ఫ్రెంచ్ డే ని చట్టబద్ధంగా ప్రతి జులై 14 నిర్వ హించడం జరుగుతుంది ఇంతటి చరిత్ర కలిగిన ఫ్రెంచ్ డే నిగీతాంజలి డీ.జీ ప్రైమరీ పాఠశాల నర్సంపేట లో దాని యొక్క గొప్పతనాన్ని తెలియజేయడం కోసం ఎంతో ఘనంగా ఫ్రెంచ్ డే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వే ములపల్లి సుబ్బారావు మాట్లా డుతూ... పాఠశాల సిబ్బందిని ముందుగా ప్రశంసిస్తూ గీతాంజలి ప్రైమరీ లో తెలుగు హిందీ ఆంగ్లం తో పాటు ఫ్రెంచ్ భాష కూడా విద్యార్థినీ విద్యార్థులకు బోధిస్తూ మంచి ఇతర భాషలను సులభతరం గా మాట్లాడే విధంగా మెలకువలు నేర్పిస్తున్నారని భవిష్యత్తులో వారు ఉన్నత చదువులకు విదేశాలకు వె ళ్ళినప్పుడు ఎంతగానో విద్యార్థు లకు ఉపయోగపడుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాహిత్య, సాంస్కృతి, కార్యక్రమాల్లో,చిరుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయి నీ ఉపాధ్యాయులకి వేములపల్లి సుబ్బారావు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

- గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా 50 వేలు అందజేత - ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

తొలి అక్షరం/బయ్యారం,జూలై31: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులు ఉండి అనారోగ్యంతో మరణించిన రైతు కుటుంబ సభ్యులకు బుధవారం సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి 50 వేలు ఆర్థిక సహాయం అందించారు. చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రైతుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.అలాగే 59సంవత్సరాల లోబడి ఉన్న రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉండి రుణాలు పొందిన రైతులు ఎవరైనా అనుకోకుండా ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మృతి చెందితే డిసిసిబి ఖమ్మం వారి సౌజన్యంతో సంరక్షణ సంక్షేమ నిధి (గ్రూప్ ఇన్సూరెన్స్) ద్వారా మరణించిన రైతు కుటుంబానికి భరోసాగా 50వేల రూపాయలు అందిస్తామని అందులో భాగమే ఇర్సులాపురం గ్రామానికి చెందిన చుంచు గురువమ్మ కుమారుడు చుంచు రంజిత్ కి అందించామని తెలియజేశారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే బయ్యారం సొసైటీ లో 2845 మంది రైతులకు గాను మొదటి విడుతలో 436 మంది రైతులకు లక్ష లోపు,రెండో విడత రుణ మాఫీలో 342 మంది రైతులకీ మాఫీ వచ్చిందని మిగిలిన రైతులు కూడా వారి యొక్క ఆధార్ కార్డ్ పూర్తి వివరాలు సొసైటీలో అందించాలని కోరారు. సంఘ సీఈవో అనూష,సిబ్బంది సురేష్,రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆగష్టు 6న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- తొర్రూర్ డివిజన్ ఎంఎస్ఎఫ్ కన్వీనర్ మంగళపల్లి నాగరాజు

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై31: తొర్రూర్ డివిజన్ కేంద్రం లో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్ అదేశాలనుసారం ఎస్సి వర్గీకరణ అమలు కొరకు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ ఆగస్ట్ 6వ తేదీన దీక్షా పిలుపు నేపథ్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.అంబేద్కర్ సెంటర్ నందు తొర్రూర్ డివిజన్ ఎంఎస్ఎఫ్ కన్వీనర్ మంగళపల్లి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ...ఎస్సి వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల నుండి వర్గీకరణ కొరకు మాదిగలు మాదిగ ఉపకులాలు ఉద్యమాలు చేస్తూ తమ ప్రాణాలను సైతం ఉద్యమం కొరకు అర్పించిన పోరాటపాటిమ మాదిగ జాతిది అని వారన్నారు. మాదిగల ఓట్ల కొరకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు మోడీ మాదిగల సభకు వచ్చి వర్గీకరణ కోసం నేను కట్టుబడి ఉన్న అని చెప్పి ఓట్లు అయిపోగానే పార్లమెంట్లో వర్గీకరణ బిల్లు పెట్టకుండా కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు.ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెస్ ఎఫ్ నాయకులు,దళిత ప్రజా సంఘాల నాయకులు మంగళపల్లి సుధాకర్,ప్రతాప్, వెంకన్న,బందు యాకయ్య,మంగళ పెళ్లి మధు,గూడేల్లి దయాకర్,ఈదురు బ్రహ్మయ్య,శ్రీకాంత్,నాగరాజు, సతీష్,త్యాగరాజ్, భరత్,విద్యాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల ఆగడాలను అరికట్టాలి

- తొర్రూర్ ఎంఈఓకి వినతిపత్రం అందజేసిన ఎల్తూరి సాయికుమార్

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై31: తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల ఆగడాలను అక్రమ దందాలను పై చర్య తీసుకోవాలని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని స్కూళ్లను మూసివేయాలని తొర్రూర్ ఎంఈఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా తొర్రూర్ లోని కొన్ని స్కూళ్లకు గ్రౌండ్ పార్కింగ్ స్థలం ఫైర్ సేఫ్టీ బస్సులకు ఫిట్నెస్ 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ 30 మందికి ఒక బాత్రూమ్, ట్రాఫిక్ ఎన్ఓసీ మున్సిపాలిటీ పన్ను సానిటేషన్ సర్టిఫికెట్ మున్సిపల్ కమిషనర్ నుండి స్ట్రక్చర్ బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్ ఆర్ అండ్ బి ఇవన్నీ లేకుండా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో విచ్చలవిడిగా ప్రైవేట్ స్కూళ్లను నడుపుతూ ప్రభుత్వాన్ని అటు తల్లిదండ్రులను నిరసన చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ బుక్స్ టై బెల్టు షూస్ సాక్సులు అమ్ముతున్న ప్రైవేట్ స్కూల్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి సూచించడం జరిగింది.

ఏకలవ్య విద్యాలయంలో చట్టాలపై అవగాహన

తొలి అక్షరం/కురవి,జూలై31: ఏకలవ్య విద్యాలయంలో జరిగిన చట్టాలపై విద్యార్థులకు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అవగా హన కలిగించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు,మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య,కురవి ఎస్సై గోపి,విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు షీటీం గురించి అవగాహన సదస్సు

తొలి అక్షరం/పెద్దగూడూరు,జూలై31: ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల విద్యాలయం, గూడూరు నందు విద్యార్థినిలకు షీ టీం గురించి నూతన చట్టాల గురించి బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలు గురించి అవగాహన సదస్సు. మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల గూడూరు నందు షి టీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గూడూరు సిఐ బాబురావు, సైబర్ క్రైమ్ సిఐ వెంకటేశ్వర్లు, షి టీం ఎస్సై సునంద అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నందు షీ టీం ఎస్సై సునంద, గూడూరు సీఐ బాబురావు, సైబర్ సీఐ వెంకటేశ్వర్లు, షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి గురించి ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ ప్రోగ్రాం లో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయిబాబా వారి యొక్క అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్,భరోసా లీగల్ అడ్వైసర్ సాహిత్య, మహబూబాబాద్ జిల్లా కళాజాత బృంద సభ్యులు రాజు,తిరుపతి,గూడూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బిక్షు నాయక్,కానిస్టేబుల్స్ అమ్రూ, మహేష్ పాల్గొనడం జరిగింది.

గుడుంబా తయారుచేసి వారిపై ఆరుగురు బైండ్ వర్

తొలి అక్షరం/నర్సింహులుపేట,జూలై31: మహబూబాబాద్ జిల్లా ను గుడుంబా రహిత జిల్లా గా తయారు చేసే చర్యల్లో భాగం గా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలు మేరకు నర్సింహులపేట మండలం లో వివిధ గ్రామాల పరిధి లో అక్రమంగా గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న వారి పై కేసు లు నమోదు జరిగిన ఏడుగురు వ్యక్తులను మండల తశిల్దార్ నాగరాజు వద్ద హాజరు పరచగా వారు మరల ఇటు వంటి నేరాలు చేయకుండా బైండోవర్ గురించి హాజరు పర్చగా తాసిల్దార్ నాగరాజు వారికీ కౌన్సిలింగ్ నిర్వహించి సంవత్సరం పాటు బైండోవర్ విధించడం జరిగింది.రెండు ఈరోజు కలిపి ఇప్పటికి 17 మంది ని బైండోవర్ చేయడం జరిగింది. స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ...మండలంలో ఎవరైనా గుడుంబా నల్ల బెల్లంపట్టిక అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాన్స్టేబుల్ విజయ్ పాల్గొన్నారు.

రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయున్ని ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై31: గురుబ్రహ్మ గురువిష్ణు అని ఊరికే చెప్పలేదు అందులో ఉన్న అంతటి జ్ఞానాన్ని కొందరు మాత్రమే గ్రహిస్తా రు.అలాంటి భావాన్ని అర్థం చేసుకు న్న కొందరు విద్యార్థులు మాటలచే ప్రభావితమైన కొంత మంది విద్యా ర్థు లు గురువును గుర్తుకు పెట్టుకొని సన్మార్గంలో నడిచేటు వంటి విద్యా ర్థులు కొందరు ఉంటారు అలాంటి గురువును దైవంగా భావించి తన పదవి విరమణ సందర్భంగా విషయాన్ని తెలుసుకున్న గురువును సగర్వంగా సన్మానించడం జరిగింది వివరాల్లోకి వెళితే.నెక్కొండ మండల కేంద్రంలోని సూరిపల్లి గ్రామ హై స్కూల్ పరిధిలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు రిటైర్డ్ అయి వెళుతున్న సందర్భంగా ఉపాధ్యాయుడు సదానందంనీ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాదబోయిన రాజు,లలిత,మమతా,రమాగడ్డం మహేష్,దాసరి సంతోష్,వివిధ పూర్వ సంవత్సరాలకు సంబంధించిన విద్యార్థులు అందరూ హాజరై ఘనంగా సన్మానించడం జరిగింది.

ఆర్టిఐ ద్వారా బిజెపి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిలర్‌కి లేఖ

తొలి అక్షరం/ చెన్నరావుపేట (నర్సంపేట), జూలై31: గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధి కుంట పడుతుందని ప్రతి యొక్క సమావేశంలో ఎంత పట్టు బట్టిన,అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగి పోయిందని,బడ్జెట్ మాత్రం విపరీ తంగా పెరిగిందని ప్రజలు కౌన్సిలర్ ల మీద వాపోతున్నారు రని అందుకు బిజెపి బీఆర్ఎస్10 మంది కౌన్సిలర్స్ కౌన్సిలర్స్ గా ఎన్నికైన నాటి నుండి అంటే తేదీ 27-01-2020 నుండి 2024 వరకు వార్డులలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఎన్ని పనులు చేసినారు, మున్సిపల్ నిధుల నుండి ఎంత వరకు ఖర్చు చేసినారు %డ% ఎంతమందికి చెక్కులు ఇచ్చినారు.వాటి పూర్తి సమాచారం ఇవ్వగలరని నేడు కౌన్సిలర్ ఆధ్వ ర్యంలో ఎవరికి వారు ఆర్టిఐ చట్టం కింద మున్సిపల్ కార్యాలయంలో శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు కి పూర్తి సమాచారం ఇవ్వవలసిందిగా ఆర్టిఐ పత్రంఅందజేయడంజరిగింది. ఈ కార్యక్రమం లో 1వ వార్డు కౌన్సి లర్ దే తిరుమల సదానందం,2వ వార్డ్ కౌన్సిలర్ జుర్రు రాజు,3వ వార్డు కౌన్సిలర్ లూనావత్ కవిత వీరన్న, 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ గద్దె రజిత చంద్రమౌళి, 11వ వార్డు గంప సునీత రఘునాథ్,13వ వార్డు కౌన్సిలర్ రుద్ర ఓంప్రకాష్ మల్లేశ్వరి, 17వ వార్డు కౌన్సిలర్ బోడ గోలియా నాయక్,23వ వార్డు కౌన్సిలర్ బాణాల ఇంద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పరిధిలో వీధి కుక్కలు స్వైర విహారం

- పడకేసిన స్పెషల్ అధికారుల పరిపాలన

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై31: నెక్కొండ మండల కేంద్రంలోని చంద్రుగొండ గ్రామ పరిధిలో వీధి కుక్కలు స్వైర విహారం ఒకటి కాదు రెండు కాదు పదిదాక ఉన్నాయి. స్పెషల్ అధికారుల యొక్క పరిపాలన పడకేసినట్టుగానే ఉంది గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచులు,వార్డ్ నెంబర్ లేకపోవడంతో గ్రామపంచాయతీ యొక్క పరిపాలన విభాగాన్ని పట్టించుకునే నాధుడే కరువైపోయిండు, స్పెషల్ ఆఫీసర్ ఎప్పుడొస్తాడో తెలియదు ఎప్పుడు పోతారో తెలియదు గ్రామాల్లో ప్రతి ఒక్క పని పడకేసినట్టుగానే ఉంది, ముఖ్యంగా వీధి కుక్కలు మరియు కోతుల బెడద సామాన్య ప్రజలను ఇబ్బందులు గురి చేయడం జరుగుతుంది. గ్రామాలలో పట్టించుకునే అధికారులే లేరు దుకాణదారులు,పాఠశాల పిల్లలు ఈ కుక్కల,బెడతతో కోతుల అరాచకాలతో చిరు వ్యాపార దుకాణదారులు మరియు ఆడపిల్లలు కుక్కలతో చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న కోతులను, కుక్కలను పట్టించుకున్నట్లు దాఖలాలే లేవు, గ్రామాలలో గ్రామ పంచాయతీల పరిపాలన విభాగాన్ని చూసుకునే సర్పంచులు ఉప సర్పంచ్, లేకపోవడంతో గ్రామాలలో చెత్త పేరుకుపోయి నట్లుగా పరిపాలన విభాగానికి సంబంధించినవి కూడా ఆ విధంగానే ఉండడం జరిగింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన పరిస్థితులను మరియు సామాన్య ప్రజల పరిస్థితిలను గమనించి కోతులు కుక్కలను, రోడ్లను సరిచేయాల్సిన బాధ్యత కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ఎంతైనా ఉంది అని చెప్పి గ్రామీణ సామాన్య ప్రజలు వాపోతున్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

తొలి అక్షరం/కేసముద్రం,జూలై31: కేసముద్రం మండలానికి నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళీధర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి హార్థిక శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపఅధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎస్కే అమీర్,పబ్బతి దామోదర్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ అన్ని వాగ్దానాలు నిలబెట్టుకుంటుంది

- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

తొలి అక్షరం/పాపన్నపేట,జూలై31: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకుంటుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వెల్లడించారు ఆయన బుధవారం పాపన్నపేట మండల పరిధిలో నార్సింగ్ గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన 134 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదింటిని అమలు చేస్తుందని, అలాగే రైతు రుణమాఫీ సైతం ప్రారంభించిందని పంద్రాగస్టు వరకు మొత్తం రైతుల రుణమాఫీ పూర్తి చేసి ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటుందని వెల్లడించారు, కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవకే పాటుపడుతూ వచ్చి ఎన్నికల నాటికి ఓట్లు అడగకుండానే ప్రజలు ఓట్లు వేసే విధంగా సేవ చేసి ప్రజా రుణం తీర్చుకుంటుందని ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం ఏడుపాయలలో కళ్యాణకట్ట, పాకశాలలను ప్రారంభించి, రాజగోపురం నుండి ఆలయం వరకు 80 లక్షలతో నిర్మించనున్న రుమ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి మల్లప్ప, శెట్టి శ్రీకాంత్ అప్ప కో ఆప్షన్ సభ్యులు గౌస్, పాపన్నపేట ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు తో పాటు వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

పతకానికి చేరువలో భారత బాక్సర్ లవ్లీనా..!

భారత మహిళా బాక్సర్, ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బోర్గహైన్ మరోసారి సత్తా చాటింది. పారిస్ ఒలింపిక్స్ 2024లో మహిళల బాక్సింగ్ 75 కేజీల విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరి మెడల్‌కు అడుగు దూరంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్లో లవ్లీనా విజయం సాధిస్తే బ్రాంజ్ మెడల్ ఖాయం అవుతోంది. బాక్సింగ్‌లో సెమీఫైనల్ చేరిన ఇద్దరు అథ్లెట్లకు బ్రాంజ్ మెడల్స్ ఇస్తారనే విషయం తెలిసిందే. మిగతా ఈవెంట్లలా బాక్సింగ్‌లో కాంస్య పోరు నిర్వహించరు. బుధవారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో లవ్లీనా బోర్గహైన్ 5-0తో నార్వే బాక్సర్ సున్నివా హెూఫ్‌స్టాడ్‌పై విజయం సాధించింది. మ్యాచ్ ఆసాంతం పూర్తి ఆధిపత్యం చెలాయించిన లవ్లీనా.. తన పంచ్ పవర్‌తో ప్రత్యర్థిని చిత్తు చేసింది. ముఖ్యంగా తన డిఫెన్సివ్ టెక్నిక్‌తో జడ్జీలను ఆకట్టుకుంది. టోక్యో ఒలింపిక్స్ 2020లో 69 కేజీల విభాగంలో తలపడిన లవ్లీనా బ్రాంజ్ మెడల్‌తో సత్తా చాటింది. ఈ సారి 75 కేజీల విభాగంలో 8వ సీడ్‌గా బరిలోకి దిగిన లవ్లీనా రెండో పతకంపై గురి పెట్టింది. ఆదివారం(ఆగస్ట్ 4) జరిగే క్వార్టర్ ఫైనల్లో లవ్లీనా బోర్గహైన్.. చైనా టాప్ సీడ్ బాక్సర్, టోక్యో సిల్వర్ మెడలిస్ట్ లి కియాన్‌తో తలపడనుంది. లవ్లీనా కంటే లి కియాన్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఈ ఒక్క మ్యాచ్ గెలిస్తే రెండు ఒలింపిక్స్ మెడల్స్ సాధించిన తొలి బాక్సర్‌గా లవ్లీనా చరిత్రకెక్కుతుంది. మహిళల సింగిల్స్ టేబుల్ టెన్నిస్‌లో భారత ప్లేయర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ రౌండ్ 16లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన రౌండ్ 32 మ్యాచ్‌లో శ్రీజ 4-2 తేడాతో సింగపూర్ ప్లేయర్ జియాన్‌ను ఓడించింది. మొత్తం 6 సెట్ల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ 9-11, 12-10, 11-4, 11-5, 10-12, 12-10 తేడాతో శ్రీజ విజయం సాధించింది. తొలి సెట్‌ను తృటిలో చేజార్చుకున్న శ్రీజ.. రెండో సెట్‌లో పోరాడి గెలిచింది. మూడు, నాలుగు సెట్లలో మాత్రం శ్రీజ అవోకగా విజయం సాధించింది. ఐదో సెట్‌లో సింగపూర్ ప్లేయర్ విజయం సాధించగా.. చివరి సెట్‌లో శ్రీజ గెలుపొందింది. ఈ గెలుపుతో ఒలింపిక్స్ రౌండ్ 16లోకి ప్రవేశించిన రెండో భారత క్రీడాకారిణిగా శ్రీజ రికార్డ్ సాధించింది. ఇప్పటికే మనికా బాత్రా రౌండ్ 16కు అర్హత సాధించిన విషయం తెలిసిందే.

మా కుర్రాళ్ల ఆటే ఆకర్షించింది: సూర్య

తాను వేసిన చివరి ఓవర్ మ్యాజిక్ కంటే.. కుర్రాళ్లు ఆడిన ఆటతీరే బాగా ఆకర్షించిందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 200లకు పైగా స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలన్నాడు. తాను కేవలం కెప్టెన్‌గా ఉండటానికి రాలేదని, నాయకుడిగా ఉండాలనేదే తన కోరిక అని చెప్పాడు. మంగళవారం రాత్రి శ్రీలంకతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ సూపర్ ఓవర్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ విజయంలో సూర్య కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ%ౌ% 'చివరి ఓవర్ మ్యాజిక్ కంటే మా కుర్రాళ్లు బ్యాటింగ్ చేసిన ఆటతీరే నన్ను ఆకర్షించింది. బ్యాటింగ్‌లో 30/4, 48/5 స్కోరు సమయంలో మా కుర్రాళ్లు బాగా ఆడడంతో ప్రత్యర్థిపై పోరాడే అవకాశం మాముందుంది. ఈ పిచ్‌పై 140 పరుగులను కాపాడుకోవడం పెద్ద కష్టమేం కాదు. మేము ఫీల్డింగ్ చేసే సమయంలో మా ప్లేయర్స్‌కు ఒకటే చెప్పా. గంటన్నరలో చివరి నిమిషం వరకూ మనస్సును నిమగ్నం చేస్తే విజయం సాధించవచ్చని చెప్పాను. 200ం స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలి. అప్పుడే జీవితం సమతూకంగా అనిపిస్తుంది' అని అన్నాడు. మా యువ ఆటగాళ్లకు ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. దీంతో నా పని తేలికైంది. గ్రౌండ్‌లో, డ్రెస్సింగ్ రూమ్‌లో పాజిటివ్ దృక్పథం ఉంది. గత మ్యాచ్‌కు ముందే కొందరికి విశ్రాంతి ఇస్తామని చెప్పాం. అందరికీ అవకాశం రావాలంటే అలా చేయాల్సిందే. సహచరుల కోసం ప్రతి ఒక్కరూ తమ స్థానాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఎప్పుడూ బ్యాటింగ్‌కు వెళ్లినా కాస్త ఒత్తిడిగా భావిస్తా. ఒక్కసారి కుదురుకుంటే.. ఆటను ఆస్వాదిస్తా. నేను కేవలం కెప్టెన్‌గా ఉండటానికి రాలేదు, నాయకుడిగా ఉండాలనేదే నా కోరిక. సహచర ఆటగాళ్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఫలితం రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటా' అని సూర్యకుమార్ చెప్పుకొచ్చాడు.

ప్రిక్వార్టర్స్‌కు చేరిన పీవీ సింధు

పారిస్ ఒలింపిక్స్-2024లో భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో బుధవారం జరిగిన ఉమెన్స్ సింగిల్ మ్యాచ్‌లో ఎస్తేనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాపై 21-5, 21-10 తేడాతో ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో ప్రిక్వార్టర్స్‌కు చేరింది. 73వ ర్యాంకర్ క్రిస్టినా కూబాపై పదో సీడ్ సింధు ఆది నుంచి విరుచుకుపడింది. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటిలోనే మూడు పాయింట్లు సాధించింది. ఆ తర్వాత సింధు తిరిగి వెనక్కి చూడలేదు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా తొలి గేమ్‌ను ఏకపక్షంగా మార్చింది. అదే జోరును రెండో గేమ్‌లోనూ కొనసాగించి రౌండ్-16కు చేరింది. మ్యాచ్‌ను 34 నిమిషాల్లోనే ముగించింది. గ్రూప్-ఎమ్‌లో సింధు అగ్రస్థానంలో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో గెలిచి నాలుగు పాయింట్లు సాధించింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన అబ్దుల్ రజాక్‌పై సింధు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించింది. కేవలం 29 నిమిషాల్లోనే 21-9, 21-6తో మ్యాచ్‌ను ముగించింది. కాగా, రియో ఒలింపిక్స్‌లో రజతం, టోక్యోలో కంచు మోత మోగించిన సింధు ఈ విశ్వక్రీడల్లోనూ పతక లక్ష్యంగా బరిలోకి దిగింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింధు పతకం సాధిస్తే .. ఒలింపిక్స్‌లో మూడు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఆమె చరిత్రకెక్కుతుంది. గత కొన్నాళ్లుగా తమ సామర్థ్యానికి తగ్గట్లుగా ప్రదర్శన చేయనప్పటికీ సింధు విశ్వక్రీడల్లో తిరిగి సూపర్ ఫామ్‌లోకి రావడం భారత్‌కు శుభసూచకం.

పీవీ సింధు ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశా..

- మను బాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు!



భారత మహిళా షూటర్ మను బాకర్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఈ హరియాణా అమ్మాయి రికార్డుల్లో నిలిచింది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన 22 ఏళ్ల మను.. అదే వేదికపై సహచరుడు సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. రెండు పతకాలు సాధించిన మను తాజాగా ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కోసం తాను ఓ ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశానని తెలిపింది. 'భారత క్రీడా చరిత్రలో గొప్ప వారి గురించి నేను ఎప్పుడూ తెలుసుకుంటూనే ఉంటా. ప్రస్తుత తరంలో పీవీ సింధు, నీరజ్ చోప్రా బాగా తెలుసు. ఇద్దరు గొప్ప అథ్లెట్స్. వారి శ్రమను అభినందించలేకుండా ఉండలేం. ఓ సమయంలో నేను పీవీ సింధు కోసం ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశా. కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తుండటంతో వారి నుంచి ఆమెను డిఫెండ్ చేయడానికి ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశా. నెటిజన్లకు కౌంటర్ ఇస్తూ అడ్డుకొనేందుకు ప్రయత్నించా' అని మను బాకర్ తెలిపింది.ఈ అంశంపై తాజాగా తెలుగు తేజం పీవీ సింధు స్పందించింది. 'మీ మంచి మనసుకు ధన్యవాదాలు. రెండు ఒలింపిక్ పతకాల క్లబ్‌లోకి మను బాకర్‌కు స్వాగతం. మేం కూడా నీ మార్గంలోనే ఉన్నాం' అని సింధు పేర్కొన్నారు. పీవీ సింధు నేడు బరిలోకి దిగనుంది. మహిళల సింగిల్స్ పోటీలో క్రిస్టిన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం జరగనుంది. ఇందులో విజయం సాధిస్తే క్వార్టర్స్‌కు చేరుకుంటుంది.

ప్రిక్వార్టర్స్ చేరిన లక్ష్యసేన్...!

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత షట్లర్లు దుమ్మురేపుతున్నారు. ఇప్పటికే మహిళల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రీ క్వార్టర్స్ చేరగా.. తాజాగా పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించాడు. బుధవారం జరిగిన తన చివరి లీగ్ మ్యాచ్‌లొ లక్ష్యసేన్ 21-18, 21-12 తేడాతో ప్రపంచ నాలుగో ర్యాంకర్, ఇండోనేషియా షట్లర్ జొనాథన్ క్రిస్టీపై విజయం సాధించింది. తొలి గేమ్‌లో ఇండోనేషియా బాక్సర్ నుంచి గట్టి పోటీని ఎదుర్కొన్న లక్ష్యసేన్.. ఓ దశలో 2-8తో వెనుకబడి ఓటమి దిశగా సాగాడు. కానీ ఆ తర్వాత అద్భుత పుంజుకొని ఆధిక్యం సాధించడంతో పాటు గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్‌లోనూ ఇదే జోరును కనబర్చి సునాయసంగా విజయం సాధించాడు. దాంతో గ్రూప్-ఎల్ నుంచి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించాడు. మొత్తం 16 గ్రూప్స్ నుంచి ఒక్కో ప్లేయర్ క్వార్టర్ ఫైనల్‌కు చేరనున్నారు. అంతకుముందు తెలుగు తేజం పీవీ సింధు రెండో విజయాన్ని నమోదు చేసింది. తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో సింధు 21-5, 21-10 తేడాతో ఎస్తేనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాను ఓడించింది. ఈ గెలుపుతో ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. 73వ ర్యాంకర్ క్రిస్టినా కూబాపై పదో సీడ్ సింధు ఆది నుంచి విరుచుకుపడింది. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటిలోనే మూడు పాయింట్లు సాధించింది. ఆ తర్వాత సింధు తిరిగి వెనక్కి చూడలేదు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా తొలి గేమ్‌ను ఏకపక్షంగా మార్చింది. అదే జోరును రెండో గేమ్‌లోనూ కొనసాగించి రౌండ్-16కు చేరింది. మ్యాచ్‌ను 34 నిమిషాల్లోనే ముగించింది. గ్రూప్-ఎమ్‌లో సింధు అగ్రస్థానంలో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో గెలిచి నాలుగు పాయింట్లు సాధించింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన అబ్దుల్ రజాక్‌పై సింధు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించింది. కేవలం 29 నిమిషాల్లోనే 21-9, 21-6తో మ్యాచ్‌ను ముగించింది. కాగా, రియో ఒలింపిక్స్‌లో రజతం, టోక్యోలో కంచు మోత మోగించిన సింధు ఈ విశ్వక్రీడల్లోనూ పతక లక్ష్యంగా బరిలోకి దిగింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింధు పతకం సాధిస్తే .. ఒలింపిక్స్‌లో మూడు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఆమె చరిత్రకెక్కుతుంది.

ఆర్చర్ విభాగంలో ప్రీక్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన దీపికా కుమారి

మహిళల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో దీపికా కుమారి ప్రీక్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. ప్యారిస్ ఒలింపిక్స్ మ్యాచ్‌లో దీపిక 6-2తో నెదర్లాండ్స్‌కు చెందిన క్వింటీ రోఫెన్‌ను ఓడించింది. క్వింటిపై దీపిక 2-0తో ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. దీపిక తొలి సెట్‌లో 29 పాయింట్లు సాధించగా.. నెదర్లాండ్స్‌కు చెందిన ఆమె ప్రత్యర్థి 28 పాయింట్లు చేసింది. తొలి సెట్‌లో ఆధిక్యంలోకి వెళ్లిన దీపిక 27-29 స్కోరుతో క్వింటి చేతిలో రెండో సెట్‌ను కోల్పోయింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య మ్యాచ్ 2-2తో సాగింది. అయితే, దీపిక మూడో సెట్‌లో పుంజుకుని 4-2తో ఆధిక్యంలో నిలిచింది. అప్పటికి.. దీపిక 25 పాయింట్లు సాధించగా, క్వింటీ 17 పాయింట్లు చేసింది. నెదర్లాండ్స్‌కు చెందిన ఈ క్రీడాకారిణి మొదటి షాట్‌ను బయట ఆడడంతో ఆమెకు పాయింట్ రాలేదు. దీంతో తర్వాతి సెట్‌లో దీపిక ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా సులువైన విజయాన్ని నమోదు చేసింది. దీపిక రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ ఆగస్టు 3న జరగనుంది. దీపిక ప్రత్యర్థి జర్మనీకి చెందిన మిచెల్ క్రోపెన్‌తో తలపడనుంది.

రామాయణంలోకి అడుగు పెడుతున్న కునాల్

బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి వార్తలు సోషల్ మీడియాలో ఎన్నోసార్లు వైరల్ కాగా.. తాజాగా ఈ భారీ ప్రాజెక్ట్‌లో మరో నటుడు భాగం కానున్నారనే వార్త తెగ షేర్ అవుతోంది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'రామాయణ'లో కీలకపాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ఆయనకు స్క్రీన్ టెస్ట్ కూడా నిర్వహించినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తన పాత్ర కోసం రిహార్సిల్స్ చేస్తున్నారని టాక్. అయితే, ఈ పాత్రకు సంబంధించిన వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచాలని భావిస్తోందట. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న 'విశ్వంభర'లోనూ కునాల్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన విలన్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. 'రామాయణ' విషయానికొస్తే.. చిత్రాన్ని రెండు భాగాలుగా తీయాలని మేకర్స్ భావిస్తున్నారు. 2025 డిసెంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేయాలనుకుంటున్నారు. దీని కోసం పన్నెండు భారీ సెట్లను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయోధ్య, మిథిలా నగరాలను తలపించేలా వాటిని తీర్చి దిద్దుతోందట మూవీ యూనిట్. 3డీ ఫార్మాట్‌లో, భారీ వ్యయంతో ముంబయిలో వీటిని రూపొందిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే దీని షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు కూడా సోషల్ మీడియాలో ఇటీవల సందడి చేశాయి. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక సమాచారం కోసం సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

విడుదలకు సిద్ధంగా రెండు భారీ సినిమాలు

- 15న రానున్న డబుల్ ఇస్మార్, మిస్టర్ బచ్చన్

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ– డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయాకిస్తే.. పూరి–రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుందీ చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.

బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

- సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం

నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.



రాజకీయాలకు దూరంగా ఉంటున్నా బడ్డీ ప్రమోషన్‌లో అలీ స్పష్టీకరణ

టాలీవుడ్‌లో కమెడియన్‌గా ఎంతో మంచి గుర్తింపు సంపాదించుకున్న వారిలో నటుడు అలీ ఒకరు. తన కామెడీ ద్వారా ప్రేక్షకులను నవ్వించి మెప్పించారు. అయితే ఈ నటుడు గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులు సినిమాలకు దూరంగా ఉండి వైసీపీలో చేరి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇక రాజకీయాల్లో ఉన్నప్పుడే తన ప్రాణ స్నేహితుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీదా కూడా విమర్శలు గుప్పించాడు. అలీ వైసీపీలో చేరినందుకు ఒకసారి పవన్ కళ్యాణ్ అలీ గురించి ఘాటుగా విమర్శలు గుప్పించగా.. అలీ అంతకు మించి స్వయంకృషితో నేను పైకొచ్చాను తప్ప నీలా చిరంజీవి వేసిన బాటలో రాలేదంటూ కౌంటరిచ్చారు. దీంతో ఇద్దరి మధ్య దూరం పెరిగిపోతూ వచ్చింది. అయితే ఏపీ ఎలక్షన్స్‌లో వైసీపీ ఓడిపోయిన అనంతరం అలీ రాజకీయలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ముఖ్యంగా మళ్లీ తనకు నచ్చిన ఫీల్డ్‌లో సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన నటించిన బడ్డీ సినిమా విడుదలకు సిద్ధం అవుతుంది. అల్లు శిరిష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ నిర్వహించగా.. ఈ ఈవెంట్‌లో శిరిష్‌తో పాటు అలీ పాల్గొన్నాడు. ప్రస్తుతం పాలిటిక్స్‌లో మీ పోజిషన్ ఏంటి అని అడుగగా.. అలీ సమాధానమిస్తూ.. నేను ఇప్పుడు ఏ పోజిషన్‌లో లేను.. ప్రస్తుతం రాజకీయల నుంచి చాలా దూరంగా వచ్చాను. అటువైపు వెళ్లాలి అనుకోట్లేదు. అంటూ అలీ చెప్పుకోచ్చాడు.ఇక మూవీ గురించి మాట్లాడుతూ.. అల్లు శిరిష్ ఎప్పుడు తాను ఒక స్టార్ హీరో తమ్ముడని బిహేవ్ చేయలేదని. నాతో చాలా గౌరవంగా ఉండేవాడు.

ఎప్పుడు బడ్డీ సినిమా గురించే మాట్లాడుకునేవాళ్లం. ఇది మా సెకండ్ కాంబినేషన్. ఈ మూవీ కూడా హిట్ అవుతుందని ఆశిస్తున్నాం అంటూ అలీ వెల్లడించాడు.

గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.